## మాజీ మంత్రికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**జహీరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ నివాసంలో ఆదివారం నియోజకర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు దసరా దసరా అలయ్‌బలయ్ కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ మంత్రికి పండగ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, కోహీర్, న్యాల్‌కల్ మొగుడంపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సుద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్, నాయకులు ఎంజి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కేతకిలో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఝరాసంగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో గత 9 రోజుల పాటు నిర్వహించి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. ఆదివారం ముగింపు ఉత్సవాలను నేత్రపర్వంగా జరుపుకున్నారు. ఝరాసంగంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ చెరువు వరకు శోభాయాత్ర నిర్వహించి చెరువులో అమ్మవారిని నిమర్జనం చేశారు. ముగింపు కార్యక్రమానికి హాజరైన భక్తులు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, రికార్డ్ అసిస్టెంట్ రమేష్, వీరేష్ స్వామి, నాగేష్, సాయి, గౌరీ శంకర్, మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.





మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో ఊడెం కృష్ణారెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుతో మాదాసు శ్రీనివాస్

## మాజీ సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు

**గజ్వేల్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో విజయదశమి పండుగ సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డిలు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డిలో ఘనంగా దసరా వేడుకలు

### ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు



సంగారెడ్డి దసరా వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో శనివారరం దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలు మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని రామ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం



చి పట్టణ వీధుల గుండా అంబేద్కర్ స్టేడియంకు భజన పాటలు ఆలపిస్తూ స్టేడియంలో నిర్వహించిన దసర వేడుకలు ఆకట్టుకున్నాయి. దుర్గమాతను పూజించి శమి పూజలు చేసి, రావణ దహనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, కృష్ణ చైతన్య, సునీతల ఆధ్వర్యంలో పాటలు పాడి ప్రజలను మంత్ర ముగ్దులను చేశారు. రామాయణంలోని ఘట్టాలను ఆధారంగా చేసుకుని నాట్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి), రాష్ట్ర ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి నేతృత్వంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

## జహీరాబాద్‌లో దసరా వేడుకలు



జంబి చెట్టుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** విజయదశమి వేడుకలను శనివారం జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామాల్లోని దుర్గమ్మ ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శివాలయం ఆలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తదితర ప్రముఖులు హాజరై జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావహ దహన సంస్కరం కార్యక్రమం నిర్వహించి పటాకుఉ కాలుస్తూ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, శివాలయం వ్యవస్థాపకులు అల్లాడి వీరేశం, నాయకులు మంకాల్ సుభాష్, గుండప్ప విజయ్‌కుమార్, అల్లాడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో దసర పండుగ సంబరాలు

**కొండపాక, అక్టోబర్ 13, ప్రభావార్త** హిందువులకు అత్యంత గొప్ప పండుగ దసరను శనివారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. చిన్నలు, పెద్దలు, మహిళలు, చిన్నారులు వృద్దులు అందరు కొత్త బట్టలు వేసుకొని జమ్మి చేట్టుకు పూజాలు చేసి దాని అకులను తెచ్చి బంగారంగా భావించిన జమ్మి అకులను తెలిసిన వారందరికి ఇస్తు కొంత మందికి పాధాభివందనం చేస్తు, మరి కొంత మందికి దండం పెడుతు సంతోషంగా గడిపారు. బందువులు, అక్క చెల్లెళ్లతో, చదువుకొవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లిన పిల్లలు రావడంతో తల్లిదండ్రుల్లో సైతం అనందం కనిపించారు. జమ్మి అకులను ఇచ్చి ఒకరికొకరు అలాయ్ బలాయ్ తీసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అదివారం దుర్గమాత విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనానికి తరలించారు.

# విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు ఇచ్చి వెలుగులు నింపాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



దసరా ఉత్సవాలలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు ఇచ్చి వెలుగులు నింపాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మిత్రమండలి 87 ఆధ్వర్యంలో నిర్వహించిన రామ్ లీలా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రావణ దాహనం కార్యక్రమానికి హుస్నాబాద్ పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. దేశం మొత్తం మీద అనేక రాష్ట్రాలో ఈ కార్యక్రమం చేపడుతారని వివరించారు. 2 దశాబ్దాలుగా హుస్నాబాద్‌లో అడిపోయిన కార్యక్రమం తాను ఎమ్మెల్యేగా అయినా తర్వాత చేయాలనుకున్నని అప్పుడే 87 మిత్ర మండలి బ్యాచ్ వారు వచ్చారన్నారు. రాబోయే కాలంలో ప్రతి యేటా ఈ కార్యక్రమం మరింత ఘనంగా జరుగుతుందన్నారు. అందరి అశీర్వాదంతో రాబోయే రోజుల్లో వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో మరింత అభివృద్ధి జరిగేలా ముందుకు తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేటలో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని ఆయా గ్రామాల్లో, పట్టణాలలో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలు దసరా



దసరా ఉత్సవాలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం చిన్నా పెద్దా నూతన వస్త్రాలు ధరించి హనుమాన్ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాలకు వెళ్లి శమి పూజలు చేశారు. పాల పిట్టను చూసి గ్రామాల్లో, పట్టణాలలో ప్రజలు కేరింతలు కొట్టారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. విజయ దశమి సందర్భంగా పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లోని

**ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.**

దసరా ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్‌లోని అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే నర్సాపూర్ చౌరస్తాతో పాటు రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన రావణాసురిని దిష్టి బొమ్మల దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కడవెర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, ముత్యల కనకయ్య, నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దయెత్తున్న పాల్గొని రావణాసురిని దిష్టి బొమ్మ దహనాన్ని అసక్తిగా తిలకించారు.

### ఘనంగా విజయదశమి వేడుకలు

**నంగునూరు/సిద్దిపేట రూరల్/సిద్దిపేట అర్బన్/మిర్‌దొడ్డి/కొముురవెల్లి/అక్టోబర్ 13, ప్రభాతవార్త**

దసరా పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఊరూరా దసరా వేడుకలతో కళకళలాడాయి. సాంప్రదాయబద్దంగా చిన్నాపెద్ద తేడాలేకుండా దసరా ఉత్సవాల్లో ఆనందంగా పాల్గొన్నారు. నూతన వస్త్రాలను ధరించిన ప్రజలు డప్పు వాయిద్యాలతో దసరా వేడుకలకు తరలి వెళ్లారు. పాలపిట్ట దర్శనం, శమీపూజతో పాటు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంగునూరు, పాలమాకుల, రాజగోపాల్‌పేట, గట్లమల్యాల, నర్మెట్ట, అక్కెనపల్లి, బద్దిపడగల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చావడీల వద్ద వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రారంభించారు. పురాతన రాజగోపాల్‌పేట కోటగడి వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**సిద్దిపేట రూరల్, అర్బన్ మండలాలలో..**

చెడుపై మంచి సాధించే విజయంగా చెప్పుకొనే దసరా పండుగను సిద్దిపేట రూరల్, అర్బన్ మండలాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో దసరా పండుగను ఆనందోత్సహాల మధ్య నిర్వహించుకున్నారు. కొత్త బట్టలు ధరించి అందంగా ముస్తాబై చెరువు గట్టుల చెంతకు వెళ్లి పాలపిట్టను దర్శించుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన జంబి చెట్టుకు పూజలు నిర్వహించగా, జంబి ఆకుకోసం పోటీపడ్డారు. జంబి ఆకుతో కుటుంబీకుల ఆశీర్వాదం అందుకొని, స్నేహితులతో పండుగ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు.

### మిర్‌దొడ్డిలో..

దసరా సంబరాలు మిర్‌దొడ్డి మండలంలో ఘనంగా జరిగాయి. మిర్‌దొడ్డి కొత్త బస్టాండు ప్రాంగణంలో రావణాసురుని ప్రతిమ ఏర్పాటు చేసి దహనం చేశారు. సీతారామ సమేత విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీది వీదిన పూజలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించిన చిన్న పెద్దా ఒకరినకొరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాలపిట్టను వీక్షించారు. ఆలయాలు కిటకిటలాడాయి. దసరా ఉత్సవాల్లో తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ పార్టీలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొముురవెల్లిలో..

కొముురవెల్లి మండలంలోని అయా గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా కొత్త బట్టలు ధరించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దల ఆశీస్సులు పొందారు. ఆయా గ్రామాల్లో పొలిమేరలకు వెళ్లి పాలపిట్టను సందర్శించుకొన్నారు. శమీ పత్రాలు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకున్నారు.

### మల్లన్న అలయంలో ఘనంగా శమీ పూజ

మండల కేంద్రంలోని మల్లన్న అలయంలో విజయ దశమి సందర్భంగా శనివారం శమీ పూజ ఘనంగా నిర్వహించారు. అలయ అధికారులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కొముురవెల్లిలో..

**కొముురవెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొముురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన దేవి త్రిరాత్రోత్స సమాప్తిలో ఆదివారం గణపతి పూజ, మంటపదేవత ఆరాధన, దేవి ఆరాధన తదితరల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దేవాలయం నుంచి కోనేరుకు తీసుకెళ్లి శ్రీ స్వామివారి కోనేరులో త్రిశూల స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, మహా మంగళహారతి, మంత్రపుష్ప సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# అమీన్‌పూర్‌లో వైభవంగా దసరా వేడుకలు



**భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు ... అలరించిన బిత్తిరి సత్తి, మంగ్లీ**

**అమీన్‌పూర్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దసరా పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్‌పూర్ చెరువు కట్టపై దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. తెలంగాణ కళాకారుడు బిత్తిరిసత్తి ప్రముఖ గాయని బిత్తిరి సత్తి మంగ్లీ ఇంద్రావతి నిర్వహించిన పలు కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌనిలర్లు కో ఆప్షన్ సభ్యులు కాలనీపెద్దలు తదితరులు పాల్గొనా న్నరు.

## బీరంగూడలో రావణ దహన కార్యక్రమం

### ముఖ్య అతిధిగా పటాన్ చెరువు డిఎస్పీ రవీందర్‌రెడ్డి

### పాటలతో అలరించిన సింగర్ మధుప్రియ

**అమీన్‌పూర్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్ 14వ వార్డు కౌన్సిలర్ ఏనుగు కవిత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడ గట్టుపైన ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి పటాన్ చెరువు డిఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విజయదశమి పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం ప్రాంగణంలో వైస్ చైర్మన్ నరసింహగౌడ్ ఆధ్వర్యంలో ఈ యొక్క రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అదేవిధంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో కలిసిమెలసి ఉండాలని ఈ యొక్క విజయదశమి సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని మా చేతుల మీదుగా జరిపించే అవకాశం కల్పించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జు స్వామికి గ్రామపెద్దలకు పుర ప్రముఖులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలియజేయడం జరిగింది. నంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్ 14వ వార్డు కౌన్సిలర్ కవిత శ్రీనివాస్‌రెడ్డి డిఎస్పీ రవీందర్‌రెడ్డిని ప్రత్యేక శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పలువురు ముఖ్య నాయకులు ఎన్ఎన్‌జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన డీహెచ్‌ఓ

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 13, ప్రభాత వార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా వైద్య శాలను డిహెచ్ఓ సంగారెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి లోని రోగులతో డిహెచ్ఓ మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మండల పరిధిలోని సంజీవన్ రావు పేటలో కలుషిత నీరు సేవించి అస్వస్థల కు గురైన గ్రామస్థులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి, వైద్యశాల సూపరిం డెంట్ రమేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## మంజీరాలో మునిగి వ్యక్తి మృతి

**పుల్కల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మంజీర నదితో స్నానానికి వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఈ నెల 11న చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం...మండలంలోని సింగూర్ గ్రామానికి చెందిన సంగెం గొల్ల విఠల్ (38) ఈ నెల 11న కూలి పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి టిఫిన్ డబ్బా వెంట పెట్టుకుని వెళ్లాడన్నారు. మధ్యాహ్న సమయంలో సింగూరు ప్రాజెక్టు దిగువన స్నానం చేసేందుకు నదిలోకి దిగగా సింగూరు గేట్లు ఎత్తడంతో ఎగువ ప్రాంతం నుంచి నీరు ఉధృతంగా చేరుకోవడంతో విఠల్‌లో నీటిలో గల్లంతయ్యాడన్నారు. ఆదివారం ప్రాజెక్టుకు దిగువన 11వ క్రస్ట్ గేటు స్పిల్‌వే వద్ద మృతదేహం నీటిపై తేలుతూ కనుగొన్నారు. మృతదేహం విఠల్‌దిగా గుర్తించారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

### -శ్రీరాజరాజేశ్వరి దేవిగా అమ్మవారి దర్శనం



ఏడుపాయల్లో ఉత్సవాలకు హాజరైన భక్తులు

**పాపన్నపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం అమ్మవారిని పసుపు రంగు పట్టు వస్త్రంతో శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి ప్రతిష్టించుకుని గోకుల్ షెడ్ వరకు ఊరేగింపుగా తీసుకుపోయి మంజీర నదిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

### జనారణ్యంగా ఏడుపాయల

ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో బస చేసేందుకు సత్రాలు అందుబాటులో లేక అవస్థలకు గురికావాల్సి వచ్చింది.

## పారిశుద్య కార్మికులకు భోజనాలు

**రామచంద్రాపురం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రం చేస్తూ ప్రత్యేకంగా కృషి చేస్తున్న పారిశుద్య కార్మికుల సేవలు అమోఘమని బిఆర్ఎస్ రాష్ట్ర నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి కొనియాడారు. శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి సూచనల మేరకు రామచంద్రాపురంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్‌లో కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింగ్, బేకు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# లోక కళ్యాణం కోసం కాలభైరవ హోమం

### హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ఏఎస్‌పి నరసింహారెడ్డి

**రామాయంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త ః** రామాయంపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారము నాడు



మహాయాగంతో పాటు, అభిషేకాలు హోమం నిర్వహించారు. రామాయంపేట మండలం చల్మెడ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెప్పెట ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో యాగం నిర్వహించగా, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హాజరై పూజలో పాల్గొన్నారు. దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ కోరిడే సుధీర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యంగరీ దేవి అభిషేకం, హోమంతో పాటు జరిగిన గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, కాలభైరవ హోమాలను నిర్వహించారు. హోమం చుట్టూ ప్రజలందరూ తిరిగి భక్తిశ్రద్దలు చాటుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రావుకు, ఎఎస్పీ నరసింహరెడ్డి తదితర నాయకులకు వేద పండితులు ఆశీర్వచనం చేశారు. లోక కళ్యాణార్థం ముత్యంరెడ్డి అభిషేకాలు, హోమం నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే రోహిత్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో



సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రతికూలత ఉననన పక్షంలో అమ్మవారి పూజ, హోమం నిర్వహిస్తే మంచి జరుగుతుందని సుధీర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ నంద్యాల నరసింహారెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్‌లు దేవే యాదగిరి, చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సప్రభాతరావు, రావిపల్లి అమరసేనరెడ్డి, వై. రమేష్‌రెడ్డి, లింగంగౌడ్, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, చింతల స్వామి, సుంకోజు దామోదర్, బండారి మహేందర్‌రెడ్డి, రమేష్‌చారితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ సర్పంచ్

### దసరా శుభాకాంక్షలు తెలిపిన కావలి కృష్ణయాదవ్



**నందిగామ, అక్టోబరు 13 ప్రభాతవార్త** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిఎంకు పూలబొకే ఇచ్చి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రిని స్వ యంగా కలిసే విధంగా అవకాశం కల్పించిన యంగ్ డైన మిక్ లెజండరీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాల పిడి ప్రవీణ్‌కుమార్ వికారాబాద్ జిల్లా ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ స్పీపర్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో కమ్మకంతో పదవి భాద్యతలు అప్పజెప్పినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ విధులు నిర్వహిస్తానని ఆయన పెర్కోన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు



**నందిగామ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** నందిగామ మండలం బుగ్గోనిగూడ మాలాధారణ చేసిన దుర్గమ్మ భక్తులు గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దసరా పండుగ రోజున పూజలు నిర్వహించారు. భవాని మాత ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడపంటలతో సిరి సంపదలతో సంపూర్ణ ఆర్యోగంతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించమని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి పూజలతో గూడెంలో ఆధ్యాత్మిక భక్తి భావం పండగ వాతావరణం నెలకొంది. ఈ పూజలో మాలదారణ చేసిన దుర్గమ్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో నెలకొల్పిన దుర్గమాత మండపం వద్ద కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ఆదివారం కనకదుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రైతులకు మంచిగా పంటలు పండాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఏఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డినాయకులు మాజీ ఎంపిటిసి రాములు ఏ రాజేందర్ రెడ్డి భకీ రఘు బి శంకర్‌రెడ్డి చిత్తరంజన్ అయ్యప్ప కుమ్మరి రవి ఉదయ్ శ్రీరామ్ భాను నరేందర్ అభిలాష్‌రెడ్డి మహేష్ కృష్ణయ్య శంకర్ జి రామచందర్ స్వాములు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివకుమార్ తండ్రి రామచంద్రయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో ఆదివారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి 10,000 ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవిగౌడ్ బిజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకొండ పాండు జంగారెడ్డిపల్లి బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో..

**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివ అనే యువకుడు కొద్ది రోజులుగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఆదివారం మరణించారు. జంగారెడ్డిపల్లి గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పసుల శివకుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 1,6000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా పసుల శివకు ఇద్దరు పిల్లల చదువుల బాధ్యతను మేము తీసుకుంటామని చెప్పారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 13) :** సనాతన ధర్మాని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. దసరా పండగను పురస్కరించుకొని ఐజా గ్రామంలోని శ్రీ స్వయంభూ కట్టకింది తిమ్మప్ప (శ్రీవెంకటేశ్వర స్వామి) దేవాలయాన్ని ఆయన సందర్శించినట్లు తెలిపారు. స్వామి వారికి దసరా పండగ సందర్భంగా పట్టు వస్త్రాలను పురోహితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. 2012లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న మీ కోసం పాదయాత్రలో భాగంగా ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనాడు దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారని, ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో 35 లక్షల రూపాయలతో టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు గుర్తుచేశారు. 2012 తర్వాత ప్రతి ఏటా ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు బక్కని నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు సుధాకర్ గౌడ్, దేవస్థానం కమిటీ సభ్యులు మేకల శ్రీను, పాగుంట నర్సింహులు, తెలుగు నర్సింహులు, షెద్రేకు, భీమన్న, శేఖర్, ఆలయ ధర్మకర్తలు, పూజారులు దేవాలయ అభివృద్ధి కోసం మరో 50 లక్షల రూపాయలను అందించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ద్వారా చంద్రబాబు నాయుడిని కోరారు.



చించల్‌పేటలో దుర్గమాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



ముభారక్‌పూర్‌లో దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటున్న గ్రామస్తులు



పోచారం అన్నోజిగూడలో జరిగిన దసరా వేడుకల్లో భాగంగా శమీపూజలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డి



మంబాపూర్ శమీ వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా దసరాపండుగ వేడుకలు

**నవాబుపేట అక్టోబరు 13 ప్రభాతవార్త** మండల ప్రజలు శనివారం విజయదశమి దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహలను ప్రతిష్టించి శరన్నవరాత్రులు పూజలు చేసి ప్రధాన వీదుల గుండా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం చించల్‌పేటలో సతిసమేతంగా పూజలో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వాహన పూజలు కూడా చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు అందరు నిర్దేశించిన స్థలానికి చేరుకుని వారాన్ని బట్టి బ్రహ్మోత్తములు నిర్ణహించిన దిశకు వెళ్ళి భక్తి శ్రద్ధలతో జమ్మి చెట్టుకు పూజలు చేసి గ్రామానికి చేరుకుని జమ్మి ఆకులను పంచుతూ వయోభేదం లేకుండా దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయానికి సంకేతమైన ఈ పండగను జయాలు కలగాలని ఆశీస్తు ఈ వేడుకలను పోలీసుల పహర మద్య శాంతియుతంగా జరుపుకున్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండంలోని అన్ని గ్రామాల్లో శనివారం విజయదశమి పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. బనలు చేసుకుంటు ఊరెగింపుగా ధక్షణ దిశకు వెల్లి జమ్మిచెట్టుకు పూజ చేశారు. అనంతనం గ్రామాల్లోని దేవాలయాల వద్ద జమ్మి ఆకును ఒకరికి ఇకటు ఇచ్చిపుచ్చుకుని దసర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుల మతాలకు అతీతంగ ప్రతి ఒక్కరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని సంతోషాలను పంచుకున్నారు. ఇందులో భాగంగానే దువిశరనన:వరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు అంబరానంటాయి. ఆట పాటలు, కోలాటాల, బజనలు, బాండులో ప్రజలు ఉత్సహంగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### పోచారం మున్సిపల్‌లో..

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 13, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో దసరా పండుగ జమ్మిపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో జరిగిన దసరా వేడుకల్లో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని జమ్మిపూజలో పాల్గొన్నారు. అయ్యప్ప ఆలయం ముందు గ్రామ ప్రజలందరితో కలిసి చెడుపై విజయం సాధించిన దానికి సూచికగా విజయపతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ ర్యాలీగా వెల్లి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిఆకు పంచుకుంటూ అలైబలై తీసుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ బాలగోని చిన్ననర్సింహులు గౌడ్, నాయకులు కాసుల దానయ్య, పొలగోని వెంకటస్వామి, బోయపల్లి సత్తిరెడ్డి, రాధారపు శ్రీశైలం, నల్లవెల్లి మురళీ, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో...

పోచారం సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ దసరా వేడుకల్లో భాగంగా పలుచోట్ల ఆయుధపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావణ దహన కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన జమ్మీపూజలో కౌన్సిలర్ పాల్గొన్నారు. ఒకరినొకరు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేముల్‌లో ఘనంగా విజయ దశమి వేడుకలు

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం విజయ దశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని ఆలయాల నుంచి వీదుల గుండా ర్యాలీగా వెళ్ళి శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు కలుసుకోని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పిండివంటలు ఆరగించారు. దసరాను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాతలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం ఆటపాటలతో దుర్గాదేవి విగ్రహల నుఊరెగింపుగా తీసుకెళ్ళి నిమజ్జనం చేశారు.

### అంబరాన్నంటిన దసరా సంబురాలు

**ఆమనగల్లు, అక్టోబర్13,ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరిగిన దశకంఠుని దహన కార్యక్రమానికి స్థానిక మున్సి పాలిటీ భారీ ఏర్పాట్లు చేసింది. పట్టణ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రావణాసురిని అంతమొందించే కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ముగింపు వేడుకలను భారీగా ఏర్పాటు చేశారు. ఆనవాయితీ ప్రకారం గాంధీచౌక్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దుర్గాదేవి శోభాయాత్రను కళాశాల మైదానం వరకు కొనసాగిం చారు. దసరా పండగా సంధర్బంగా నిర్వహించిన కార్య క్రమంలో ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ ప్రమోద్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, గోరటి జ్యోతి నర్సింహ్మ, దివ్య శ్రీకాం త్‌సింగ్, విజయ్‌కృష్ణ, బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్, సుందూరి ఝాన్సి చంద్రశేఖర్, చెన్నకేశవులు, సోనజయ రాంనాయక్, దుడ్డు కృష్ణయాదవ్, కోఆప్షన్‌మెంబర్లు మేడిశెట్టి శ్రీధర్, పాష, ఫర్వీన్ హమీద్, నాయకులు కండె హరిప్రసాద్, పాపిశెట్టి రాము, గజ్జెయాదమ్మ, జెనిగల గిరియాదవ్ తదితరులు ఉన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో శనివారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే దసరాను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. షమి పూజ, ఆయుధ పూజలు చేశారు. మండల ప్రజలు జమ్మిని ఒకరికి ఒకరు పంచుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కన్నులపండువగా దుర్గామాత నిమజ్జనం....

మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో ఆదివారం నిమజ్జనం చేశారు. మండలంలో షాబాద్, తాళ్లపల్లి, హైతాబాద్, సర్దార్‌నగర్, మల్లారెడిగూడ, కుమ్మరిగూడ, గొళ్లూర్‌గూడ, బొబ్బిలిగామ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను శోభాయాత్ర నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న పోలీస్ అధికారులు, భక్తులు



షమి పూజ చేస్తున్న భక్తులు



గాంధీచౌక్ వద్ద దసరా వేడుకలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు



ఆమనగల్లులో బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్



ఆమనగల్లు శ్రీకన్యకపరమేశ్వరిఆలయంలో చివరి రోజు పూజలు చేస్తున్న భక్తులు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

**కడ్తాల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖశాంతులు విరజిల్లుతాయని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అమ్మవార్లను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు సమకూరుతాయని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పంచామృతాలను టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు తీసుకొచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమాజ శాంతిని కాంక్షించి ప్రజలంతా భక్తి భావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. శ్రీనివాస్‌గౌడ్, కుటుంబ సభ్యులు అయిళ్ల లక్ష్మమ్మ, అయిళ్ల పద్మశ్రీ, సురేష్, రాజు, ప్రవీణ్, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుకాదేవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, బిచ్చనాయక్, రమణారెడ్డి, జోహార్‌లాల్, శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, అభి, ప్రధాన అర్చకులు బిచ్చానాయక్ మాదారం యాదగిరి, విజయ్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా దుర్గాదేవి శోభయాత్ర

**ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శాస్త్రోక్తతంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవిని ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా శోభాయాత్రతో వెళ్ళి భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామెూ హన్‌గుప్త అధ్యక్షతన జరిగిన శోభాయాత్రలో మహిళలు, పురుషులు, పెద్దలు, పిల్లలు, యువత పెద్దసంఖ్యలో హాజరైనారు. సంప్రదాయమైన ఏకీకృత దుస్తులు ధరించి మహిళలు మంగళహారతితో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రతిఏడాది లాగే ఈఏడాది కూడా శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షుడు రాంమోహన్‌గుప్త తెలిపారు. కార్యక్రమంలో బికుమాండ్ల నర్సింహ్మగుప్త, బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, బికుమాండ్ల పాండయ్య, నటరాజ్‌యాదయ్యగుప్త, అర్థం నర్సింహ్మ, మేడిశెట్టి శ్రీధర్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, కండె సుమన్, జగన్, సామల కృష్ణయ్య, అర్థం శ్రీనివాస్, అజిలాపూర్ శ్రీనివాస్, కర్నాటి సురేష్, జూలూరి సతీష్, దొంతు సత్యనారాయణ, బికుమాండ్ల శ్యాంసుందర్, సామల వెంకటేశ్, కండె పాండురంగయ్య, గాదె శివకుమార్, శ్యామ్, తదితరులు ఉన్నారు.

## మా సంతకాలు టాంపరింగ్ చేశారు


### షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 13) :** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి గండె సురేష్ ఎవరినీ సంప్రదించకుండా తనకు తానే జనరల్ కౌన్సిల్ సభ్యుల పేర్లను రాసుకొని తమ సంతకాలను టాంపరింగ్ చేసి జిల్లా మహాసభ అధ్యక్షులకు అందజేశారంటూ ఆర్యవైశ్య సంఘం ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్త, పట్టణ అధ్యక్షులు కల్వ యాదగిరి గుప్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ గుప్తకు సంయుక్తంగా ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గండె సురేష్ గుప్త తమను సంప్రదించినది వాస్తవమేనని, కానీ తాను రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, అందుకు మా ఇరువురి మద్దతు కావాలని కోరుతూ ఒక లేఖను తీసుకువచ్చారన్నారు. అందులో గండె సురేష్ చేసిన కార్యక్రమాలు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా చదివి తాము ఇరువురము సంతకాలు చేశామని, అంతకు ముందే కొంత మంది మండల అధ్యక్షుల సంతకాలు కూడా ఉన్నాయని, వాటిని చూసి మేము కూడా సంతకాలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కానీ రంగారెడ్డి జిల్లా జనరల్ కౌన్సిల్ షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ మండలాలకు సంబంధించి పేర్లు ఉన్న లేఖలో మాత్రం తాము సంతకాలు చేయలేదని, గండె సురేష్ గుప్త మరియు ఆయన సహచరులు కలిసి మాకు ఎలాంటి సమాచారం లేకుండా మా సంతకాలు 33 టాంపరింగ్ చేసిన లేఖను జిల్లా మహాసభకు పంపడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒక బాధ్యత కలిగిన ప్రస్తుత జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న గండె సురేష్ గుప్తపై సంఘం తరఫున క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. గండె సురేష్ గుప్త ఇచ్చిన జాబితాను రద్దు పరిచాలని, 2018–2019 సంవత్సరంలో ఉన్న జనరల్ కౌన్సిల్ జాబితాలో కొన్ని మార్పులు చేర్పులు చేసి, తాము ఇరువురము చర్చించుకొని కొత్త జనరల్ కౌన్సిల్ జాబితాను పంపుతామని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రతిని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడికి కూడా పంపినట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొన్నారు.



సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఫిర్యాదు చేస్తున్న షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నేతలు

## గవర్నర్ దత్తాత్రేయ అలయ్ బలయ్‌కు షాద్‌నగర్ నేతలు




అలయ్ బలయ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** హర్యానా రాష్ట్ర గవర్నర్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో షాద్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు పాల్గొన్నారు. అనేక సంవత్సరాలుగా దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భిన్నమైన పార్టీ నాయకులను, విభిన్నమైన సిద్ధాంతాలు కలిగిన వారిని ఒకే వేదిక మీదకి తీసుకువచ్చి రాయకీయాలలో నూతన సాంప్రదాయాలను సృష్టించారని వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఏర్పడ్డ జేఏసీకి ఈ సాంప్రదాయం స్ఫూర్తి అని వివరించారు. అనంతరం దత్తాత్రేయ వారిని సన్మానించి స్వాగతించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా పాల్గొన్నట్లు శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

### టీపీసీసీ అధ్యక్షుడుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు నగరంలోని ఆయన నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మైహిషాసుర వర్దినిని దర్శించుకున్న ప్రముఖులు

**మొయినాబాద్ అక్టోబరు12, ప్రభాతవార్త :** దసరా సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమా త చివరి రోజు మహిషాసుర వర్దిని అవతారాన్ని దర్శించుకున్న చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్‌భరత్, సిఐ పవన్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు, మండలంలోని మొయినాబాద్ పంచాయితీలో ఉన్న గుల్షన్ కాలనీలో, కాలనీ అసోసి యేషన్ వారు నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత మండపాన్ని ఏర్పాటుచేశారు, గత ఎనిమిది రోజులు నిత్య భక్తులతో పూజలందుకున్న అమ్మవారు, చివరి రోజు మహిషా సుర వర్దిని అవతారం కావడంతో భక్తులు పోటెత్తి అమ్మవారిని దర్శించుకున్నారు, అశోక్‌దాస్, సుర్యకాంత్ రెడ్డి, శ్రీశైలం, మహేందర్, తుకారం, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, నర్సయ్య, ముత్తుక్రిష్ణ, రాజేష్, సుకుమార్, విజయ్‌కుమార్, నర్సింహా నాయి, గుల్షన్ కాలనీ వాసులు తధితరులు పాల్గోన్నారు,

## వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

**నవాబుపేట అక్టోబరు 13 ప్రభాతవార్త,** అచేతనమైన స్థితిలో ఉన్న వారికి, ఏదైనా సహయం అందిస్తే వారి కళ్ళల్లో కనిపించే ఆనందం ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుందనిగ్రేస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు సదాలక్ష్మి అన్నారు. దసరా సందర్భంగా మండల పరిదిలోని పులుమామిడిలో సంస్థ తరుపున వృద్ధ మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ తరుణంలో వారితో కలిసి సద్దుల బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా భావంతో చేపే ఏపనైనా అందులో నిస్వార్థం దాగి ఉంటుంని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఈలాంటి కార్యక్రమానికి కృషి చేస్తునట్లు చెప్పారు. సాటి వారికి సహయం చేయడాన్ని మనుసున్న వారందరు అలవరుచు కోవాలని ఆమె పిలుపునిచ్చారు. చాల కాలంగా స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మమేకమై ఉన్నాని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేసన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం, పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పెద్దకుర్వ బాలప్ప (48)కు ఐదు ఎకరాలపొలము ఉంది. అందులో వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించేవాడు. పంటకు అడవి పందుల బెడదతో ప్రతి రోజు రాత్రి చేనుకు కాపలగావెళ్ళేవాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి చేనుకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఏదో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు తెలుపగా తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు బాలప్ప మృతిచెందాడు. మృతుడి భార్య అంజిలమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు. కుర్వ బాలప్పకు భార్య, ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

